# 34. (89)

“ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును, ఆయన తత్వముయొక్క మూర్తిమంతమునై యుండి” హెబ్రీ 1:4

పల్లవి: సాగిలపడి మ్రొక్కెదము – సత్యముతో
ఆత్మలో మన ప్రభు యేసుని – ఆ ఆ ఆ

1. మోషేకంటే శ్రేష్టుడు – అన్ని మోసములనుండి విడిపించున్
వేషధారులను– ద్వేషించున్ – ఆశతో మ్రొక్కెదము ॥సాగిల॥

2. అహరోనుకంటే శ్రేష్ఠుడు – మన ఆరాధనకు పాత్రుండు
ఆయనే ప్రధాన యాజకుడు – అందరము మ్రొక్కెదము ॥సాగిల॥

3. ఆలయముకన్న శ్రేష్ఠుడు – నిజ – ఆలయముగ తానే యుండెన్
ఆలయము మీరేయనెను–ఎల్లకాలము మ్రొక్కెదము ॥సాగిల॥

4. యోనాకంటే శ్రేష్ఠుడు – ప్రాణ దానముగా తన్ను అర్పించెన్
మానవులను విమోచించెన్ – ఘనపరచి మ్రొక్కెదము ॥సాగిల॥

5. సొలొమోనుకన్న శ్రేష్ఠుడు – సర్వ జ్ఞానమునకు ఆధారుండు
పదివేలలో అతిప్రియుండు – పదిలముగా మ్రొక్కెదము ॥సాగిల॥

6. రాజులకంటె శ్రేష్ఠుడు – యాజకులనుగా మనలను జేసెన్
రారాజుగ త్వరలో వచ్చున్ – రయముగను మ్రొక్కెదము ॥సాగిల॥

7. అందరిలో అతి శ్రేష్ఠుడు – మనకందరికి తానే ప్రభువు
హల్లెలూయకు పాత్రుండు – అనుదినము మ్రొక్కెదము ॥సాగిల॥